గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

యాదగిరిగుట్ట, జనవరి 20 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జన్మనక్షత్రం సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే గిరిప్రదక్షిణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొననున్నట్లు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 5గంటలకు స్వామివారి వైకుంఠ ద్వారం వద్దకు చేరుకుని పాదయాత్ర చేస్తారని చెప్పారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. భక్తులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీల బలోపేతానికి సర్కారు కృషి

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : ధర్మారంలో అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, జనవరి 20 : అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.12లక్షలతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ జ్యోత్స్న, సూపర్‌వైజర్ మధురమ్మ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లింగయ్యయాదవ్, నాయకులు జోజి, పూర్ణచందర్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. పట్టణంలో సోమవారం జరిగిన మున్సిపాలిటీ పాలకవర్గం సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు కట్ట వద్ద ఉన్న స్థలంలో నీటి పారుదల శాఖ అనుమతితో అమరవీరుల స్మారక స్తూపం నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో పట్టణంలో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక పోటీలకు రూ.2లక్షలు కేటాయింపు కోసం పాలక వర్గం తీర్మానం చేసింది. సమావేశంలో మున్సిపల్ వైస్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని దాచారంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరువాలి : పీడీ

అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ నర్సింహారావు

భువనగిరి అర్బన్, జనవరి 20 : అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరువాలని ఐసీడీఎస్ పీడీ నర్సింహారావు అన్నారు. పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. బియ్యం, గుడ్లు, బాలామృతం, పాల నాణ్యత, రిజిస్టర్, స్టాక్‌ను తనిఖీ చేశారు. అనంతరం బాలింతలతో మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వి.విజయ గౌరి, ఆయా భాగ్యమ్మ పాల్గొన్నారు.

దూది వెంకటాపురం పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ

దూది వెంకటాపురంలో తరగతి గదిలో విద్యార్థులను సిలబస్ అడిగి తెలుసుకుంటున్న డీఈఓ సత్యనారాయణ

రాజాపేట, జనవరి 20 : మండలంలోని దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ సత్యనారాయణ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9, 10 తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన సిలబస్ వివరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉదయాన్నే లేచి శ్రద్ధతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలి

● భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్ పోచంపల్లి, జనవరి 20 : పోచంపల్లి పట్టణ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. వేసవిలో నీటి ఇబ్బందులు రాకుండా కొత్త మోటార్లకు రూ.5లక్షలు, వాటర్ పైప్‌లైన్ల రిపేర్లకు రూ.5లక్షలు, అవసరమైన చోట్ల కొత్త బోర్లు వేసి మోటార్లు ఏర్పాటుకు రూ.10 లక్షలు, శానిటేషన్ నిర్వహణకు రూ.15 లక్షలు, శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించుటకు రూ.10 లక్షలు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.15లక్షలు ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదించినట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

'ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

నిరాహార దీక్ష చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్స్ ఉద్యోగులు

భువనగిరి అర్బన్, జనవరి 20 : ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మన్ బి.బాలరాజు అన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎస్ఈ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్ష ఈ నెల 24వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ హైమద్, కో చైర్మన్ చిలువేరు విజయ్‌కుమార్, కో కన్వీనర్ అప్పిడి రాజిరెడ్డి, సభ్యులు భాస్కర్‌రెడ్డి, సీహెచ్ సురేశ్, బి.శ్రీను, సైదులు, నరేశ్, నర్సింహస్వామి, తనీశ్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుడిపై దాడిచేసిన వారిని శిక్షించాలి'

జనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

రామన్నపేట, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడిచేసి విద్యార్థి కాళ్లు మొక్కించిన వారిని కఠినంగా శిక్షించాలని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసరాజు యాదగిరి, పాల్వంచ హరికిషన్, దొడ్డి స్వామి, కంచి రవికుమార్, సిల్వేరు అనిల్‌కుమార్, కుమారస్వామి, త్రివేణి ప్రసాద్, శ్రీశైలం, గణేశ్, కృష్ణ పాల్గొన్నారు.

మదర్ డెయిరీ ఆస్తులు విక్రయిస్తే ఊరుకోం

- పాడి రైతులకు రోడ్డున పడేసే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల సమయంలో పాడి రైతులకు ఇచ్చిన హామీలు ఏవీ?
- కాంగ్రెస్ అసమర్థతతోనే పడిపోయిన పాల అమ్మకాలు
- భూములు అమ్మితే పాడి రైతులతో కోర్టును ఆశ్రయిస్తాం
- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జనవరి20 : మదర్ డెయిరీ స్థిరాస్తులు విక్రయిస్తే ఊరుకునేది లేదని ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్, వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మదర్ డెయిరీ సంస్థలో 60 శాతం పాల సేకరణ ఆలేరు నియోజకవర్గంలోనే ఉంటుందని, ఇక్కడి రైతులను రోడ్డున పడేసే యోచనలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు చూస్తున్నారని తెలిపారు. ఇదే జరిగితే మంత్రులు, ఎమ్మెల్యేలను గ్రామాల్లో అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మదర్ డెయిరీ ఆస్తుల విక్రయాలకు వ్యతిరేకంగా త్వరలో పెద్దఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. సంస్థ ఆస్తులను కాపాడేందుకు దేనికైనా సిద్ధమేనని, ఈ విషయంపై మదర్ డెయిరీ, జిల్లా అధికారులు, కలెక్టర్లను కలిసి వినతులను సమర్పిస్తామని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి వివరిస్తామని తెలిపారు. నాలుగు నెలల క్రితం జరిగిన మదర్ డెయిరీ ఎన్నికల్లో కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రలోభాలకు గురిచేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి రూ.30 కోట్ల గ్రాంట్స్, లీటరుకు రూ. 5 బోనస్‌తోపాటు, బకాయి బిల్లులు, ప్రతి నెలా మొదటి తేదీరోజే బిల్లులను చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పి, గెలిచిన తర్వాత మాట మార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ చైర్మన్‌గా లింగాల శ్రీకర్‌రెడ్డి ఉన్న సమయంలో 95 వేల లీటర్ల పాలు మార్కెటింగ్ చేసి సంస్థను నష్టాల నుంచి అరికట్టారని తెలిపారు. లీటరు పాలకు రూ. 5 పెంచి పాడి రైతులకు అండగా నిలిచారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మదర్‌డెయిరీని ఆదుకునేందుకు రూ. 30 కోట్ల గ్రాంట్స్‌ను విడుదల చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సంస్థ చైర్మన్ అయిన అనంతరం పాల మార్కెటింగ్ 45 వేల లీటర్లకు పడిపోయిందని, పాడి రైతులకు రూ. 4 తగ్గించారని అన్నారు. నాలుగు నెలల్లోనే సంస్థ పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయిందని, నిబంధనల ప్రకారం ఈ సమయంలో సంస్థ స్థిరాస్తులు విక్రయించేందుకు వీలు లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అసమర్థతతో మదర్ డెయిరీ సంస్థ మూతపడే స్థితికి చేరుకుందన్నారు. సంస్థ రోజుకు 120 లీటర్ల పాలను సేకరిస్తే ఇందులో 45 లీటర్ల పాలను అమ్ముకుంటారని ఆరోపించారు. మిగతా 75 వేల లీటర్ల పాలను పెరుగు, పాల పొడిగా చేసి విక్రయించడం వల్ల లీటరుకు రూ. 13 సంస్థకు నష్టం వస్తుందన్నారు. అదే పాల రూపంలో అమ్మితే రూ. 13 నష్టం పోయి లీటరుకు రూ. 3 లాభం గడించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కొనడం తెలియదని, అమ్ముడొక్కటే తెలుసని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి వద్ద ప్రస్తావించి, విజయ డెయిరీకి రూ.100 కోట్ల గ్రాంటు ఇచ్చినట్లుగా మదర్ డెయిరీకి రూ.100 కోట్ల గ్రాంట్‌ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచులు కర్రె వెంకటయ్య, గుంటి మధుసూదన్ రెడ్డి, కసావు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాజాపేట మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, పట్టణ సమన్వయ కర్త కర్రె మిట్ట వెంకటయ్య, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోగుల జశ్వంత్, మాసాయిపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుణగంటి బాబురావు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

రామన్నపేట మండలంలో నేటి నుంచి గ్రామ సభలు

రామన్నపేట, జనవరి 20 : ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు మంగళవారం నుంచి ఈ నెల 24వరకు ఆరు బృందాలతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.యాకూబ్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న ఇస్కిళ్ల, పల్లివాడ, బోగారం, నీర్నెముల, లక్ష్మాపురం, బాచుప్పల గ్రామాల్లో, 22న జనంపల్లి, నిదానపల్లి, ఉత్తటూరు, కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, శోభనాద్రిపురం, 23న మునింపంపుల, కక్కిరేణి, సర్నేనిగూడెం, బి.తుర్కపల్లి, సిరిపురం, సూరారం, 24న రామన్నపేట, తుమ్మలగూడెం, వెల్లంకి, ఎన్నారం, కుంకుడుపాముల, దుబ్బాక గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

భూదాన్ పోచంపల్లి మండలంలో..

భూదాన్ పోచంపల్లి : మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి ఈ 24వరకు గ్రామపంచాయతీల్లో ఉదయం 9గంటల నుంచి గ్రామ సభలు జరుగుతాయని ఎంపీడీఏ రాపర్తి భాస్కర్‌గౌడ్, ఇన్‌చార్జి తాసీల్దార్ నాగేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న జలాల్‌పూర్, మెహర్‌నగర్, గౌస్‌కొండ, పెద్దరావులపల్లి, సాయినగర్, జగత్‌పల్లి, 22న పెద్దగూడెం, జూలూరు, కనుముక్కుల, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, 23న కప్రాయపల్లి, రామలింగంపల్లి, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం, అంతమ్మగూడెం, 24న శివారెడ్డిగూడెం, భీమనపల్లి, ఇంద్రియాల, పిలాయిపల్లి, దేశ్‌ముఖి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 26నుంచి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గ్రామసభలో అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

విషపురుగు కాటుతో విద్యార్థిని మృతి

రాజాపేట, జనవరి 20 : మండలంలోని నెమిలె గ్రామానికి చెందిన విద్యార్థిని వేముల కావ్య (14) విషపురుగు కాటుకు గురై మృతి చెందింది. కావ్య స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. చదువులో ఆమె ఫస్ట్ ఉండేది. శుక్రవారం పాఠశాలకు సెలవు ఉండడంతో తన వ్యవసాయ బావి వద్దకు రేగు పండ్ల కోసం వెళ్లింది. రేగు పండ్లు ఏరుతుండగా.. చేతికి ముళ్లు కుచ్చుకున్నట్లు అనిపించింది. దాంతో ఆ విషయాన్ని ఇంట్లో చెప్పలేదు. రాత్రికి అపస్మారక స్థితికి చేరుకోగా.. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందింది. పాము లేదా ఏదైనా విష పురుగు కాటు వేయడంతోనే మృతి చెందిందని డాక్టర్ నిర్ధారించారు. కావ్య మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, తోటి విద్యార్థులు కంటతడి పెట్టారు.

వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

వలిగొండ, జనవరి 20 : మండలంలోని టేకులసోమారం గ్రామ పరిధిలోని పనుమటివారిగూడెంలో అక్రమంగా నిల్వ చేసిన వంద క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పౌర సరఫరాల అధికారులు సోమవారం సీజ్ చేశారు. టేకులసోమారం గ్రామానికి చెందిన కిరాణం వ్యాపారి కొడితాల వెంకటేశం చుట్టుపక్కల గ్రామాల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తన ఇంట్లో నిల్వ చేశాడు. విశ్వసనీయ సమాచారంతో పౌర సరఫరాల అధికారి బాలమణి అధ్వర్యంలో దాడులు చేసి బియ్యాన్ని సీజ్ చేశారు. పౌరసరఫరాల అధికారు ఫిర్యాదు మేరకు వెంకటేశంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

మండల ప్రజల ఆదరణ మరువలేనిది

● జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి



జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, ఉమామాధవ రెడ్డి, భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ నేత వెంకటేశ్వర్‌రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం, జనవరి 20 : మండల ప్రజలు తనను జడ్పీటీసీగా గెలిపించి జడ్పీ చైర్మన్ పదవి పొందడానికి చూపిన ఆదరణ, అభిమానం ఎన్నడూ మరువలేనని జడ్పీ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గట్టుమైసమ్మ ఆలయం వద్ద సోమవారం ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ఎలిమినేటి ఉమామాధవ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి గట్టుమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సందీప్‌రెడ్డితో కేక్ కట్ చేయించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎప్పుడు అవకాశం వచ్చినా బొమ్మలరామారం మండల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాలనర్సింహ, నాయకులు మల్లేశ్, శ్రీకాంత్ గౌడ్, పాపిరెడ్డి, ఆంజనేయులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి : బీఆర్ఎస్

మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరి అర్బన్, జనవరి 20 : పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కమిషనర్ పి.రామానుజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో దరఖాస్తు చేసుకున్న పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, పంగరెక్క స్వామి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గోపాల్, మహేశ్, రాజు, రమేశ్, భిక్షపతి, ఇక్బాల్ చౌదరి, ఖాజం, బబ్లూ, ఇస్మాయిల్, లక్ష్మణ్, సుభాశ్, రహీం, నయీమ్, నర్సింహ, నితీశ్, సూరజ్, సైదులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

● జడ్పీ సీఈఓ శోభారాణి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేసేలా సమగ్ర చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓ ఎన్.శోభారాణి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నేటి నుంచి ఈ నెల 24వరకు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి నాలుగు పథకాలకు సంబంధించిన జాబితాలను చదివి వినిపించాలన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. సమావేశంలో తాసీల్దార్ కళ్యాణ్, ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాస్‌రావు, ఎంపీఓ దినకర్‌గౌడ్, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పథకాల అమలులో గ్రామ సభలు కీలకం : ఆర్డీఓ

గ్రామ సభల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

వలిగొండ, జనవరి 20 : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో గ్రామ సభల తీర్మానం కీలకమని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. గ్రామసభల నిర్వహణపై మండల కేంద్రంలో అధికారులతో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామసభలను శాంతియుతంగా నిర్వహించి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. మంగళవారం అక్కంపల్లి, చిత్తాపురం, దాసిరెడ్డిగూడెం, దుప్పెల్లి, ఏదుళ్లగూడెం, గోకారం, గొల్లెపల్లి, కంచనపల్లి, నర్సయ్యగూడెం గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. 22న గోపరాజుపల్లి, గుర్నాథ్‌పల్లి, కేర్చిపల్లి, లోతుకుంట, ఎం.తుర్కపల్లి, మాందాపురం, ముద్దాపురం, నాగారం, పులిగిల్ల, సంగెం, టేకులసోమారం, 23న జంగారెడ్డిపల్లి, లింగరాజుపల్లి, మొగిలిపాక, నర్సాపురం, నాతాళ్లగూడెం, రెడ్లరేపాక, సుంకిశాల, వలిగొండ, వర్కట్‌పల్లి, వెంకటాపురం, 24న జాలుకాల్వ, నెమిల కాల్వ, పహిల్వాన్‌పూర్, ప్రొద్దటూర్, వెల్వర్తి, వేములకొండ, అరూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని చెప్పారు.

సమావేశంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేదారేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా సర్వే చేపట్టాలి

● ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేకాధికారి అనితారామచంద్రన్

మహదేవ్‌పూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి అనితారామచంద్రన్, కలెక్టర్ హనుమంతరావు

బీబీనగర్, జనవరి 20 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా పారదర్శకంగా సర్వే చేపట్టాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేకాధికారి అనితారామచంద్రన్ అన్నారు. మండలంలోని మహదేవ్‌పూర్, మక్తానంతారంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కలెక్టర్ హనుమంతరావుతో కలిసి సోమవారం పరిశీలించారు. సాగుకు యోగ్యం కాని భూములను పరిశీలించి మక్తానంతారంలో చెరువులో మునిగిన భూములకు రైతు భరోసా వర్తింపజేయవద్దన్నారు. రైతుల పట్టా భూములను, అసైన్డ్ భూముల వివరాల నమోదును పరిశీలించారు. రైతు భరోసా జాబితాలో అనర్హుల పేర్లు ఉండకూడదని, రాళ్లు, గుట్టలు, ఇండ్ల వెంచర్లు, లేఅవుట్‌లు, నాలా భూములను జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు వస్తాయని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీఏఓ గోపాల్, సివిల్ సప్లయ్ అధికారి వనజాత, మండల ప్రత్యేకాధికారి సుహాసిని, తాసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

భువనగిరి కలెక్టరేట్ : సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

● కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 20 : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో సోమవారం అన్ని శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు సజావుగా జరిగేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేదిక, సీటింగ్ పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజులారెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గ